క్లుప్తంగా

మూల పెద్దమ్మ ఆదాయం రూ.8.10 లక్షలు



కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

గడివేముల: మండల కేంద్రంలోని మూలపెద్ద మ్మ ఆలయానికి హుండీ కానుకల ద్వారా రూ. 8,10,575 ఆదాయం వచ్చినట్లు ఈఓ రామ లింగారెడ్డి తెలిపారు. భక్తులు హుండీలో వేసిన కానుకలను బుధవారం లెక్కించారు.ఆరు నెల ల కాలానికి ఈ ఆదాయం వచ్చినట్లు ఈఓ వెల్ల డించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి హరిచంద్రారెడ్డి, సిబ్బంది రామసుబ్బయ్య, నంద్యాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీచర్‌కు గాయాలు



ఉపాధ్యాయురాలిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల కేంద్రంలోని జాతీయ రహ దారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ మోడల్ స్కూల్ సైన్స్ టీచర్ ఈ.సౌజన్య గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. ఆమె తన భర్త రమేశ్‌తో కలిసి పిల్లలను విజ యానికేతన్ పాఠశాలలో వదిలిపెట్టడానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొంది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. 108 సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రురాలిని శాంతిరామ్ ఆసుప త్రికి తరలించారు. మిగతా వారికి ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోడుమూరు రూరల్: స్థానిక కోటవీధికి చెందిన ఖలీల్ అహమ్మద్ (44) అనారోగ్యంతో మంగ ళవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలు సుకున్న వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, జెడ్పీ టీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి బుధవారం ఉదయం వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ కోడుమూరు, సి.బెళగల్ మండ లాల అధ్యక్షులు రమేష్‌నాయుడు, సోమశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు తేనేశ్వరరెడ్డి, బైన్‌దొడ్డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఉపసర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి

పాణ్యం: పాణ్యం మేజర్ గ్రామ పంచాయితీలో గతంలో స్వీపర్‌గా పని చేసిన నాగముణి (55) బుధవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న సర్పంచ్ మేకల పల్లవి, ఈఓ ఆనందరావు మృతదేహానికి నివాళులర్పించారు. నాగమణి ఆరోగ్య సమస్యల కారణంగా విధులు మానుకో వాల్సి వచ్చిందని వారు తెలిపారు. అనంతరం ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

స్కూల్ గేమ్స్‌పై సమీక్ష



పీఈటీలతో మాట్లాడుతున్న హెచ్‌ఎం

గడివేముల: స్థానిక జెడ్పీ స్కూల్ ఆవరణలో ఈ నెల 10వ తేదీ జరిగే క్రీడలను సద్వినియో గం చేసుకోవాలని హెచ్‌ఎం శ్రీనివాసులు తెలి పారు. అండర్ 14, 17 విభాగాల్లో పోటీలు జరు గుతాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహిస్తు న్నారని చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారందరూ ముందుగా పాఠశాల పీడీ భుజంగరావు వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కర్నూలు(సెంట్రల్): కూటమి ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో కుమ్మరివీధి, చిత్తారివీధి, గనిగల్లి గంగరాజు వీధి, మంగలి వీధి, నడిగడ్డ వీధులకు సంబంధించి 10, 11, 12 సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. పేదలకు ఇంటి స్థలంతోపాటు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు దంబోళం శ్రీనివాసరావు, అన్వర్‌బాషా, రఫియా, దేవిబాయ్, నూర్జహా న్ ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను అడ్డుకోరెందుకు..?

- ఎక్సైజ్, ఆర్టీసీ, ఇరిగేషన్ అధికారులకు సభ్యుల ప్రశ్నల వర్షం
- ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ శాఖల నిర్వహణ తీరుపై ఎంపీపీ మండిపాటు
- ఇకనైనా మండలాభివృద్ధికి కృషి చేయాలని సూచన



ఆర్‌అండ్‌బీ శాఖ తీరుపై మండిపడుతున్న ఎంపీపీ బొంతల మునెప్ప

సి.బెళగల్: గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు వెలిశాయి. నాసిరకం, కల్తీ మద్యం విక్ర యిస్తున్నారు. బడులు, దేవాలయాల వద్ద యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మైనర్లకు సైతం మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఎక్సైజ్ అధికారులను నిలదీశారు.

మండల కేంద్రంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం అధికార యంత్రాంగం నిర్లక్ష్యం పై సభ్యుల ప్రశ్నలు, మండిపాటు, ఆగ్రహాలు, అధికా రుల సమాధానాలు మధ్య వాడీవేడిగా సాగింది. మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపీడీఓ రాణెమ్మ నిర్వహించిన సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, కోడుమూరు ఎక్సైజ్ ఎస్‌ఐ విజయలక్ష్మి, మండల ఆయా శాఖల అధికారులు హాజరై మూడు నెలల కాలంలో చేపట్టిన పనులు, ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమాలపై నివేదికలను చదివి వినిపించారు. ఏఓ మల్లేష్‌కుమార్ పంట నమోదు, పండ్లు, పూల తోటల సాగు ప్రోత్సాహకాలను వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో పాటు ఆర్‌అండ్‌బీ, పీఆర్, ఇరిగేషన్ (ఏపీఐ డీసీ) ఏఈలు మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను తెలియజేశారు.

అధికారుల నిలదీత: ఎక్సైజ్, ఏపీఎస్ ఆర్టీసీ, ఇరిగేషన్ (ఏపీఐడీసీ) శాఖల అధికారుల నిర్లక్ష్యంపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపిస్తూ, తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

☛ మండలంలో ఆర్టీసీ బస్సు సర్వీసుల నిర్వహణపై సభ్యులు ప్రశ్నలను లేవనెత్తగా.. తాము కూడా ఇబ్బం దులు పడుతున్నట్లు ఎంపీడీఓ రాణెమ్మ, డీటీ పురు షోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ తరపున సభకు వచ్చిన ఎమ్మిగనూరు డిపో కంట్రోలర్ రాజన్న సైతం తమ కుటుంబ సభ్యులు కూడా బస్సుల కొరత, అస్త వ్యస్తంగా నిర్వహించడంపై ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించడంతో బస్సుల పర్యవేక్షణ, నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే చేతులెత్తేశారని సభ్యులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

☛ కొత్తకోట ఏపీఐడీసీ పథకం అధికారుల నిర్లక్ష్యం, పథకం నిర్వహణ తీరుపై ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మణిమోహన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు ఏఈలపై ధ్వజమెత్తి పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

☛ రోడ్ల అధ్వాన స్థితి, రీసర్వే, భూ సమస్యలపై ఆయా శాఖల అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఎం పీపీ బొంతల మునెప్ప మండిపడ్డారు. ఆర్‌అండ్‌బీ ఏఈ ఫిబీ రోడ్ల అభివృద్ధిపై వివరిస్తున్న సమయంలో సి.బెళగల్‌తో పాటు, ఆయా గ్రామాల ప్రధాన రహదా రుల సమస్యలపై ఎంపీపీ ప్రశ్నలను లేవనెత్తారు. 'అదిగో అనుమతులు, ఇదిగో నిర్మాణాలు' అంటూ ఎంతకాలం ప్రజలను మభ్యపెడతారంటూ అసహనం వ్యక్తం చేస్తూ, రోడ్ల మరమ్మతు పనులు ఎప్పుడు చేప డతారో సభ్యులకు స్పష్టంగా చెప్పాలని పట్టుబట్టారు. కనీసం నిర్వహణ పనులను సైతం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఏఈ గత సమావేశాల్లో వెల్లడించిన తీరునే సభకు తెలియజేసి సెలవు తీసుకున్నారు.

☛ రీసర్వేలో భూ సమస్యలను ఎందుకు పరిష్కరిం చడం లేదంటూ ఎంపీపీ.. డీటీ పురుషోత్తం, వీఆ ర్వోలను ప్రశ్నించారు. రైతుల భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండిప డ్డారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలి పారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యద ర్శులు పాల్గొన్నారు.

బాలికల అభ్యున్నతికి కృషి



బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీన

సి.బెళగల్: బాలికల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సి.బెళగల్ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీన అన్నారు. ఆమె బుధవారం సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగం గా ఆయా పాఠశాలల హెచ్‌ఎం నాగలక్ష్మి, ఎస్‌ఓ జ్యోతి అధ్యక్షతన బాలికల చదువు, భవి ష్యత్ నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా.. బాలికలను బతకనిద్దాం.. బాలి కలను చదివిద్దాం నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బాలికల సంరక్షణ, అభ్యున్నతికి సహకారం అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా బాలికల చట్టాలు, కేసులు, బాల్య వివాహాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పిం చారు. అనంతరం ఆయా పాఠశాలల్లో బాలికలకు పలు అంశాలపై క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

ఉల్లాస్ అక్షర ఆంధ్రపై అవగాహన



వీటీఎస్‌లకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు

పాణ్యం: మండల కేంద్రమైన పాణ్యం ఎమ్మార్సీ భవనంలో ఎస్ఆర్‌జీఎస్ వలంటీర్లకు "ఉల్లాస్ అక్షర ఆంధ్ర" కార్యక్రమంపై బుధవారం అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీ ణ్‌కుమార్ మాట్లాడుతూ.. నిరక్షరాస్యులైన గ్రామి కులు అక్షరాస్యులుగా మారే బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తగిన సామ గ్రిని సమకూరుస్తుందని తెలిపారు. వీటీఎస్‌లు ప్రతిరోజూ సెంటర్ నిర్వహణ సమయంలో హాజరు నమోదు చేసి, ఫొటోలు తీసి పంపాలని సూచిం చారు. ప్రతి వలంటీర్ కనీసం 10మంది నిరక్షరా స్యులను అక్షరాస్యులుగా మార్చేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం వీటీఎస్‌లకు టీఎల్ఎం పుస్త కాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ శేషన్న, వయోజన విద్య ఉప సంచాలకుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము రేగుతోంది



కోడుమూరులో రోడ్డుపై రేగిన దుమ్ము



గడివేములలో..

- భారీ వాహనాలతో రేగుతున్న దుమ్ము
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, ప్రజలు

కోడుమూరు రూరల్: కోడుమూరులోని ప్రధాన రోడ్లన్నీ దుమ్మురేగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణ పరిధిలోని కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు వైపు వెళ్లే రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో పాటు, రోడ్లకిరువైపులా మట్టి భారీగా పేరుకుపోయింది. భారీ వాహనాల వెళ్లే క్రమంలో భారీగా దుమ్ము రేగుతోంది. వాహనదారులు, పాద చారులు, రోడ్డుకిరువైపులా ఉన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించడంతో పాటు, రోడ్ల కిరువైపులా పేరుకుపోయిన మట్టిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

గడివేముల: మండల కేంద్రమైన గడివేములలో భారీ వాహనాల రాకపోకల సమయంలో ఏర్పడే దుమ్ముతో వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్ట రీకి చెందిన భారీ వాహనాలు గడివేములలో వెళ్తు న్నప్పుడల్లా పెద్ద ఎత్తున దుమ్ములేస్తోంది. వారికి కేటాయించిన రహదారిలో కాకుండా గ్రామంలోకి రావడంతో దుమ్ము లేస్తోందని.. ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనిపించని పరిస్థితి తలెత్తుతోం దని స్థానికులు వాపోతున్నారు. దుమ్ముతో వృద్ధులు, శ్వాసకోశ సమస్యలున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోకి భారీ వాహ నాలు రాకుండా త్వరగా బైపాస్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు విన్నవించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భారీ వాహనాలు గ్రామంలోకి రాకుండా చూడాలని కోరుతున్నారు.

మెరుగైన వైద్యసేవలందించండి



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు

కర్నూలు(హాస్పిటల్): ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, క్యాజువాలి టీలో మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం ఆసుప త్రిలోని ధన్వంతరి హాలులో హెచ్‌ఓడీలు, ప్రొఫెసర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ఎస్, ఎన్‌టీఆర్ వైద్యసేవ, ఈ-హాస్పిటల్‌తో పాటు పలు అంశాలపై చర్చించారు. ఓపీ, ఐపీ డిశ్చార్జ్ ఫార్మసీ డేటా ఎంట్రీ ప్రాసెస్, ఈ-హాస్పిటల్‌లో అమలు, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వైద్యసేవలలో సమయపా లన, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఆసు పత్రిలో తరచూ తనిఖీలు చేస్తామని, విధుల్లో లేని అసి స్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. శానిటేషన్ సిబ్బంది అన్ని విభాగాలను శుభ్రంగా ఉం చాలన్నారు. ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన దృ ష్ట్యా వైద్యులు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటర మణ, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిచరణ్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, వైద్యులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించకుంటే అప్పులపాలే!



కోడుమూరులో ఉల్లి రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు రూరల్: ఉల్లికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేకపోతే అప్పుల ఊబిలో కూరుకు పోవాల్సిందేనని రైతులు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వద్ద వాపోయారు. ఎమ్మెల్యే బుధవారం కోడుమూ రులో ఉల్లి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లా డారు. ఉల్లి దిగుబడులు బాగున్నా మార్కెట్లో గిట్టు బాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నామని, ఉల్లిని కొనే నాథుడు లేక గొర్రెలకు, పశువులకు మేతగా వదిలేసుకుంటున్నామంటూ రైతులు వాపోయారు. ఇప్పటికే చాలామంది రైతులు ఉల్లి పంటపై ఆశలు వదిలేసుకున్నారని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంది

పంట బీమా ప్రీమియం కూడా తామే చెల్లించాల్సి వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న పాలనలో ఏనాడూ ఇలాంటి సమస్య లేద న్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పంటలకు బీమా చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిం చి ఆదుకునేందంటూ రైతులు ఎమ్మెల్యేకు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. రైతుల ఇబ్బందుల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానం టూ ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకు ముందు ఎమ్మెల్యే దస్తగిరి కోడుమూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీ శనగ విత్తనాల పం పిణీని ఏఓ రవిప్రకాష్‌తో కలిసి ప్రారంభించారు.

నీటి మళ్లింపు ప్రారంభం

సి.బెళగల్: మండలంలోని తుంగభద్ర నది నుంచి క్రిష్ణదొడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి మళ్లింపును ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఆయన బుధవారం మండల పరిధిలోని గుండ్రేవులకు చేరుకుని నదికి గంగపూజ, మోటార్లకు పూజలు నిర్వహించిన అనంతరం స్విచ్ ఆన్‌చేసి నది నీటిని క్రిష్ణదొడ్డి ఎత్తిపోతల పథకానికి మళ్లించారు. ఇరిగే షన్ డీఈ సుబ్బారాయుడు, ఏఈ సూర్యప్రకాష్, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ, సాగు నీటి సంఘాల చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శుల కార్యవర్గం ఎంపిక



సి.బెళగల్లో నూతనంగా ఎంపికైన కార్యదర్శుల కార్యవర్గ సభ్యులు

సి.బెళగల్: మండలంలోని గ్రామ పంచాయతీ లలో గ్రేడ్ – 1 నుంచి గ్రేడ్ – 6 వరకు హోదాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. బుధవారం స్థానిక మం డల పరిషత్ కార్యాలయంలో వారు సమావేశమై కమిటీ నాయకత్వాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి, అధ్యక్షుడిగా రాజేష్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, కోశాధికారి అంజన్‌కు మార్, కార్యవర్గ సభ్యులుగా మరో ఐదుగురు, సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

జీఎస్టీ సంస్కరణలపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గురువయ్యశెట్టి

ఓర్వకల్లు: సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జీఎ స్టీలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలపై అవ గాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ గురువ య్యశెట్టి విద్యార్థులకు సూచించారు. బుధ వారం స్థానిక ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జీఎస్టీ తగింపుపై విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు 'మానవ వనరులు– అభివృద్ధి' అలాగే డిజిటల్ సాధికార తపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో యాస్మిన్, సంతోష్, మహ్మద్‌రఫీ ప్రతిభ కనబ రిచి బహుమతులు అందుకున్నారు.

జీఎస్టీ 2.0పై విద్యార్థులకు పోటీలు

కర్నూలు సిటీ: జీఎస్టీ తగ్గింపుపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొని ప్రయోజనాలు పొం దాలని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ సూచించారు. జీఎస్టీ 2.0పై బుధ వారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు ప్రదా నం చేశారు. అలాగే జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వ హించే పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవా లని ఆకాం క్షించారు. వర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీల అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో కొనసాగించకుంటే ఆమరణ నిరాహార దీక్ష

కర్నూలు కల్చరల్: యూజీసీ (క్లాజ్ 13) గైడ్ లైన్స్ ప్రకారం తమను విధుల్లో కొనసాగించాలని రాయ లసీమ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ (సీటీఏఆర్‌యూ) నాయకులు బుధ వారం వర్సిటీ అధికారులకు నోటీస్ పంపినట్లు అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బి.సాయినాథ్ పేర్కొన్నారు. విధుల్లో చేరిన రెండవ సంవత్సరం రివ్యూ జరిపి తర్వాత నుంచి ఏటా సెల్ఫ్ అప్రైజల్ రిపోర్ట్ తీసుకొని విధుల్లో కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నలుగురు ఉద్యోగులు న్యాయస్థా నాన్ని ఆశ్రయించి మినిమం టైం స్కేల్ కింద 2017 నుంచి ఎలాంటి బ్రేక్ లేకుండా కొనసా గుతున్నారని వివరించారు. మిగిలిన స్టాఫ్ సైతం సమాన పనికి సమాన వేతనం కోసం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు పొందారని తెలిపారు. అయితే రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్‌సీ హెచ్‌ఈ) ఇటీవల కాంట్రాక్ట్ సిబ్బంది పని తీరుపై సమీక్ష నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేసిం దని పేర్కొన్నారు. 20 ఏళ్లకుపైగా విధులు నిర్వహి స్తున్న స్టాఫ్‌పై యూపీసీ ఆదేశాలకు అనుగుణంగా చర్యలకు దిగడం సరైందని కాదని వాపోయారు. వర్సిటీ అధికారులు స్పందించి సమస్యను పరిష్క రించుకుంటే దశల వారీగా ఉద్యమం చేపట్టి ఆమ రణ నిరాహార దీక్షకు దిగుతామని, న్యాయపరంగా పోరాటం చేస్తామని వర్సిటీ అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతలకు సన్మానం



కోట్ల హర్ష, ఆదిమూలపు సతీష్‌లను సత్కరిస్తున్న నాయకులు

కోడుమూరు రూరల్: వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూ టివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికైన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ సతీష్‌ను బుధవారం గూడూరు ఎంపీపీ సునీత ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలతో సత్క రించారు. ఈ సందర్భంగా కోట్ల హర్ష మాట్లాడు తూ.. గ్రామాల్లోని కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివ రించడంతో పాటు, ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. మునగాల సర్పంచు గోపాల్, వైఎ స్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి క్రిష్ణారెడ్డి, ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి మాధవ స్వామి, కార్మిక శాఖ కార్యదర్శి దివాకర్‌రెడ్డి, మం డల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు రామచంద్రుడు, దౌలత్ బాషా, కొండారెడ్డి, సుబ్బన్న, బడేసాహెబ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

- పరిశీలించిన కలెక్టర్ సిరి

ఓర్వకల్లు: ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 16వ తేదీ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ సిరి సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో సమారు 200 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ నిర్వహిం చేందుకు అధికారులు నిర్ణయించారు. వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్, సభా ప్రాంగణానికి సంబం ధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. వాహ నాల పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించా రు. బహిరంగ సభకు దాదాపు 3 లక్షల మంది ప్రజ లు హాజరయ్యేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపా రు. అందుకు అనుగుణంగా తాగునీరు, మొబైల్ లెట్రీన్లను సమకూర్చాలని అధికారులకు సూచిం చారు. హెలీప్యాడ్ వద్ద పటిష్టమైన భద్రతా సిబ్బం దిని ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాల ని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈని ఆదేశించారు. మెయిన్ వె న్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుద్ధ్య పనులను సకాలం లో పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభ, వాహనా ల పార్కింగ్, హెలీప్యాడ్ తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను అమర్చాలని పేర్కొన్నారు. అనంతరం నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికా రులతో చర్చించారు. 11 చోట్ల పార్కింగ్ ప్రాంతాల్లో 2 బేసిక్ లైఫ్ సపోర్టు అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా బహిరంగ సభ ప్రదేశంలో వీఐపీల కోసం 10 పడకల హాస్పిట ల్, సామాన్య ప్రజల కోసం 20 పడకల హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. హెలీప్యాడ్, ఓర్వకల్లు సీహెచ్‌సీల వద్ద స్పెషలిస్టు వైద్యులు, అత్యవసర వైద్య బృందాలను, మందులు, స్ట్రెచర్స్, వీల్‌చైర్స్, అవసరమైన వైద్య పరికరాలను అం దుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశిం చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఏర్పాట్లపై సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణతో చర్చించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి, జిల్లా వైద్యాధికా రిణి శాంతికళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరి టెండెంట్ వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా, సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రహ్మణ్యం, డీపీఓ భాస్కర్, ఐసీడీఎస్ పీడీ విజయ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, తహసీ ల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం



కల్వర్టు కుంగిన చోట కంప పుల్లలతో సూచికలు

- కుంగిన కల్వర్టు వద్ద పుల్లలతో సూచికలు
- ఆర్‌అండ్‌బీ అధికారుల తీరుపై ప్రజల విస్మయం

సి.బెళగల్: మండలంలో రోడ్ల అధ్వాన స్థితితో ప్రయాణికులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. సి.బెళగల్ నుంచి గూడూరుకు వెళ్లే దారిలో సి.బెళ గల్ శివారులోని ఇటుకల బట్టీల వద్ద ప్రధాన రోడ్డుపై కల్వర్టు రెండు వైపులా కుంగింది. రోడ్డుతో పాటు కల్వర్టు సైతం భారీగా కుంగడంతో రాక పోకలు సాగించేందుకు ప్రయాణికులు, వాహన దారులు బెంబేలెత్తుతున్నారు. కల్వర్టు కుంగిన విషయం వాహనదారులకు తెలియజేసేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన ఆర్‌అం డ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భారీ వాహనాలు వచ్చే ప్రధాన రహదారిపై సూచి కలు ఏర్పాటు చేయకుండా కేవలం గోతులలో కం ప పుల్లలు పెట్టి చేతులు దులుపుకున్నారు. వాహన దారులు దగ్గరకు వచ్చేవరకు పుల్లలు కనిపించక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రమాదం అంచున ప్రయాణిస్తుండటంపై వాహన దారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కల్వర్టు లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.